# రోడ్లపై విద్యుత్ వాహనాల పరుగులు

- నగరంలో లక్షకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలు
- క్రమంగా పెరుగుతున్న కార్లు, ఆటోలు
- పెట్రోల్, డీజిల్ చార్జీలతో ప్రత్యామ్నాయం వైపు వాహనదారులు
- సరిపడా చార్జింగ్, బ్యాటరీ కేంద్రాలు లేక ఇక్కట్లు




**హైదరాబాద్, జూన్ 16 ప్రభాతవార్త**

పెట్రోల్, డీజిల్‌ధరలతో వాహనదారులు దీనికి ప్రత్యామ్నాయంగా వచ్చిన విద్యుత్ వాహనాల వైపు దృష్టి సారిస్తున్నారు. సాధారణ వాహనంతో పోలిస్తే విద్యుత్ వాహనం కొనుగోలు ఖర్చు కొంత ఎక్కువే అయినప్పటికీ రోజువారి ఖర్చులు తగ్గించు కునే అవకాశం ఉండటంతో మెజార్టీ వాహనదారులు ఇటువైపు ఆలోచిస్తున్నారు. పైగా.. పెట్రోలు బం కుల్లో బారులు తీరవలసిన అవసరం లేదు. ఇంధ నం కోసం ప్రతిరోజు రూ. వందల్లో వెచ్చించ వలసిన పనిలేదు. రాత్రిపూట ఓ ఐదారు గంటలు చార్జింగ్‌చేస్తే చాలు పగలంతా హాయిగా మీ వాహ నాలపై పరుగులు తీయొచ్చు. అందుకే సిటీజనులు ఇప్పుడు ఈవీ(ఎలక్ట్రిక్ వెహికల్స్) వైపు చూస్తు న్నారు. ఇంధనభారాన్ని దృష్టిలో ఉంచుకొని చాలా మంది ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తు న్నారు. ఒకసారి చార్జింగ్ చేస్తే కనీసం 60 నుంచి వంద కిలోమీటర్లవరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం చేసే సదుపాయం ఉన్న వాహనాలు కూడా ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. దీంతో విద్యుత్ ఆధారిత వాహనాలపై ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా ఇప్పటికే నగరంలో సుమారు లక్ష20వేలకు పైగా వాహ నాలు వచ్చి చేరాయి. మొదట్లో కేవలం స్కూటర్లు మాత్రమే రోడ్లపై కనిపించగా.. ప్రస్తుతం అన్ని బ్రాండ్లకు సంబంధించిన బైక్‌లు, కార్లు కూడా రోడ్లపై దూసుకుపోతున్నాయి. వాటిలో లక్షకు పైగా ద్విచక్ర వాహనాలే ఉన్నట్లు అంచనా. ఈ కేటగిరీకి చెందిన వాహనాల అమ్మకాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి.

నగరంలో సుమారు ఐదారేళ్ల క్రితమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మొదలైంది. కానీ ఈ మూడేళ్లుగా బ్యాటరీ బండ్ల దూకుడు పెరిగినట్లు రవాణా అధికారులు చెబు తున్నారు. ఎలక్ట్రిక్ బైక్‌లకు ఇటీవల భారీగా డిమాండ్ పెరిగిన దృష్ట్యా.. కొనుగోలుదారులు కనీసం రెండు, మూడు నెలల ముందే వాహనా లను బుక్‌చేసుకోవలసి వస్తోంది. కొన్ని బ్రాండ్ లకు చెందిన వాహనాల కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని కనీసం 3నెలల పాటు ఎదురు చూడవలసి వస్తుందని ఉప్పల్‌కు చెందిన బుర్రా వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు. పెట్రోల్ వాహనం కంటే ధర కొద్దిగా ఎక్కువే అయినా ఇంధన భారాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రిక్ బైక్ కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**బ్యాటరీల భరోసా పెరిగింది...**

గతంలో కంటే ఇప్పుడు నాణ్యమైన బ్యాటరీలు వినియోగంలోకి వచ్చాయి. దీంతో వాహనదారు లకు ఎలక్ట్రిక్ వాహనాలపైన భరోసా పెరిగింది. నాలుగేళ్ల క్రితం నాసిరకం బ్యాటరీల కారణంగా తరచుగా ప్రమాదాలు జరగడంతో చాలామంది వెనుకడుగు వేశారు. కానీ కొన్ని ఆటోమొబైల్స్ సంస్థలు నాణ్యమైన బ్యాటరీలతో మార్కెట్‌లోకి వచ్చాయి. ఐదేళ్ల వారెంటీలతో వాహనాలను విక్ర యిస్తున్నాయి. మొదట్లో నాణ్యతలేని బ్యాటరీలు త్వరగా వేడెక్కేవి.

కానీ రెండేళ్లుగా ఆటోమోటివ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఏఐఎస్) ధృవీకరించిన ప్రమా ణాల మేరకు బ్యాటరీలు వస్తున్నాయి. నాణ్యత బాగా పెరిగింది. బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (బీఎంఎస్) బాగుంది అని ఓ ఆటో మొబైల్ డీలర్ చెప్పారు. దీంతో ధర కాస్త ఎక్కువే అయినా నమ్మక మైన బ్రాండ్‌లకు చెందిన వాహనాలనే వినియోగ దారులు కొనుగోలు చేస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనా లను ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం వాహనాలకు పన్ను నుంచి మినహాయింపునిచ్చింది.

**చార్జింగ్ కేంద్రాలు అవసరం...**

ప్రస్తుతం బైక్‌ల వరకు ఇంట్లోనే చార్జింగ్ చేసు కోవచ్చు. కానీ ఎక్కువ దూరం ప్రయాణించవలసి నప్పుడు సిటీలో చార్జింగ్ సదుపాయం లేకపోతే చాలా కష్టం. ఇప్పుడు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి పెట్రోల్ బంకులో ఒక చార్జింగ్ కేంద్రం ఉండే విధంగా ఏర్పాటుచేయాలని వాహనదారులు కోరు తున్నారు. నగరంలో 1,07,200 బైక్‌లు, 9,750 కార్లు, 1,550 ఆటోలు, 75ఈ-రిక్షాలు, 1,500 గూడ్స్ క్యారేజ్‌లకుపైగా ఎలక్ట్రిక్ వాహనాలు రోడ్డు పైకి వచ్చినా సరిపడా చార్జింగ్, బ్యాటరీ కేంద్రాలు లేక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే బ్యాటరీ మార్పిడి సెంటర్లు తక్కువగా ఉన్నాయని పేర్కొంటున్నారు. ఢిల్లీలో విద్యుత్ వాహనాల ఛార్జింగ్‌కోసం కేవలం రెండేళ్ల వ్యవధి లోనే 597 ఛార్జింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంతేకాదు ఈజెడ్ యాప్‌ను, బెంగళూరులో ఈవి మిత్రయాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే చార్జింగ్ కేంద్రాలు, బ్యాటరీ మార్పిడి సెంటర్ల వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. కానీ నగరంలో ఇప్పటివరకు ఈ దిశగా అడుగులు వేయలేదు. అంతేకాదు నగరం లో వాహనాల నిష్పత్తి మేరకు నగరంలో ఛార్జింగ్ కేంద్రాలు, బ్యాటరీ మార్పిడి స్టేషన్లు లేకపోవడం ఇబ్బందిగా మారింది. రెండేళ్ల క్రితం టిఎస్ రెడ్‌కో ఎనర్జీ స్టోరేజ్ పేరుతో ఒక విధానం రూపొందిం చింది. డీజిల్, పెట్రోల్ ఎంత సులభంగా లభిస్తుందో అంతే సులభంగా ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటు లోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. కానీ ఇప్పటికీ ఆ మేరకు ఏర్పాట్లు చేయకపోవడంతో ఎలక్ట్రిక్ బైక్‌లు, కార్లు కొనుగోలు చేస్తున్న వాహన దారులకు ఇబ్బందులు తప్పడంలేదు. పొరపాటున ఛార్జింగ్ అయిపోయి బండి రోడ్డు మధ్యలో ఆగి పోతే.. ఇతరవాహనాల సహాయంతో వాటిని ఇంటి వరకు తోసుకొని వెళ్లాల్సి వస్తోంది. అపార్టుమెంట్ల లో ఉంటున్న వారు ఎలక్ట్రిక్ వాహనాలు కొను గోలు చేయాలని ఆశించినా... ఇంట్లో ఛార్జింగ్ పాయింట్‌కు అవకాశం లేకపోవడంతో వారు ఇం దుకు వెనుకాడుతున్నారు. అదే రోడ్లు, సైడ్ పెట్రోల్ బంకులు, మెట్రోస్టేషన్ల వద్ద మరిన్ని చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి వటిని ఆన్‌లైన్‌లో అను సంధానిస్తే మరింత ప్రయోజనం చేకూరుతుంది.



# హైదరాబాద్ వార్త






# ఎంటమాలజీ ఏం చేస్తోంది..!

- గ్రేటర్‌లో విజృంభిస్తోన్న దోమలు
- ఇప్పటికే పలుప్రాంతాల్లో డెంగీ కేసులు
- అయినా జిహెచ్‌ఎంసీ మొద్దు నిద్ర
- కనిపించని ఏఎల్‌ఓ..పత్తాలేని ఫాగింగ్
- రెండు, మూడు నెలలకోసారి కూడా రాని సిబ్బంది
- ఇతర పనులు చెబుతున్నారంటూ తప్పించుకుంటోన్న వైనం
- నియంత్రణ చర్యలు చేపట్టకున్నా.. రూ.కోట్లు ఖర్చు

**హైదరాబాద్, జూన్ 16 ప్రభాతవార్త**

వర్షాలు తరచూ పడుతున్నాయి.. నగరంలో దోమల తీవ్రత అధికమైంది. ప్రమాదకర డెంగీ వ్యాప్తి మొదలైందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో కేసుల నమోదు పెరిగింది. అయినా, జిహెచ్‌ఎంసి, శివారు మున్సి పాలిటీల్లో మొద్దునిద్ర వీడడం లేదు. సాధారణం గానే దోమల నియంత్రణ పట్టని ఎంటమాలజీ విభాగం ఇటీవల కాలంలో మరింత ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. వారానికో మారు యాంటీ లార్వా ఆపరేషన్(ఏఎల్‌ఓ), ఫిర్యాదులను బట్టి ఫాగింగ్ చేయాల్సి ఉండగా, రెండు, మూడు నెలలకోమారు కూడా సిబ్బంది కనిపించడంలేదు. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లినా.. క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

గ్రేటర్‌లోని ఎంటమాలజీ విభాగంలో సుమారు 2,500మంది సిబ్బంది ఉన్నారు. దోమల నియం త్రణ, సిబ్బంది వేతనాల కోసం ఏటా రూ. 10 కోట్లకుపైగా సంస్థ ఖర్చు చేస్తోంది. అయినా ఫలి తం కనిపించకపోగా దోమకాటు వ్యాధులు అధిక మవుతుండడం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యం, క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతారాహిత్యంతో నగర వాసులు అనారోగ్యం పాలవుతున్నారు. ఎంటమా లజీ సిబ్బందికి బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌ఓ) బాధ్యతలు చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు తది తర పనులు అప్పగిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల పాటు ఏఎల్‌ఓ, ఫాగింగ్ నిలిచిపోతోంది. దీనిని సాకుగా చూపుతోన్న సిబ్బంది, ఆయా పనులు అప్పగించని సమయంలోనూ దోమల నియంత్రణ చర్యలు చేపట్టడంలేదు. నెలల తరబడి రాకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తే.. జిహెచ్‌ఎంసి లో అన్ని పనులూ మాకే చెబుతారు. అందుకే రాలేకపోతున్నామని సిబ్బంది సమాధానం చెబు తుండడం గమనార్హం. ఒకటి, రెండుకాదు మెజార్టీ ఏరియాల్లో ఇదే దుస్థితి. అయినా ఎప్పటిలాగే రసాయనాలు, పెట్రోల్ కోసం కోట్లాది రూపా యలు ఖర్చవుతుండడం గమనార్హం.

**లార్వా దశలోనే..**

నిల్వ ఉన్న నీటిలో లార్వా ఉత్పత్తి అయి క్రమేణా దోమలు వృద్ధి చెందుతాయి. అందుకే లార్వా నియంత్రణకు వారానికోమారు ఇంటింటికీ తిరిగి ఏఆర్‌ఓ చేస్తారు. ఆయాపరిధిలోని ప్రాంతా ల్లో రోజుకు కొన్నిబస్తీలు, కాలనీల్లో రసాయనాలు పిచికారి చేస్తారు. కొంత కాలంగా సిబ్బంది క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు. లంగర్‌హౌస్, బాగ్ లింగంపల్లి, బల్కంపేట, విజయనగర్ కాలనీ, ఎల్‌బినగర్, చైతన్యపురి, యూసుఫ్‌గూడ, ఉప్పల్, రామంతాపూర్, అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కూకట్‌పల్లి, మూసాపేట, బాలానగర్, చింతల్, గాజులరామారం, జీడిమెట్ల, మాపూర్, రాజేంద్రనగర్, శాస్త్రిపురం, ఫలక్‌నుమా, టోలిచౌకి, గుడిమల్కాపూర్, కార్వాన్, టప్పాచబుత్ర, జియా గూడ, బహదూర్‌పురా, కిషన్‌బాగ్ తదితర ప్రాం తాల్లో దోమల తీవ్రత ఎక్కువగా ఉంది. నగర శివారు మున్సిపాలిటీలు బోడుప్పల్, ఫిర్జాదిగూడ, నిజాంపేట, దుండిగల్ తదితర మున్సిపాలిటీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. హుస్సేన్‌సాగర్ వరదనీటి కాలువ, మూసీ తీరప్రాంతాల్లో పరిస్థితి మరీ అధ్వాన్నం. సాయంత్రమైందంటే ఇళ్ల నుంచి బయ టకు రాలేకపోతున్నామని, కంటిమీద కునుకు కూడా ఉండడం లేదని అక్కడి ప్రజలు చెబుతున్నారు.

నగరంలో డెంగీ కేసుల నమోదు జులైలో మొదలవుతుంది. ఈ ఏడాది వర్షాలు కూడా పడు తున్నాయి. జూన్‌లోనే పలు ప్రాంతాల్లో ప్రజలు డెంగీ బారినపడ్డారు. దీంతో మున్ముందు ఏం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : ఈటల

**యూసుఫ్‌గూడ, జూన్ 16, ప్రభాతవార్త :** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మల్కాజిగిరి ఎమ్‌పి ఈటెల రాజేందర్ అన్నారు. శ్రీవివేకానందనగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీభూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుష్కర(12వ) బ్రహ్మోత్సవాలు సందర్భంగా జరిగిన పూజాకార్యక్రమాలలో ఎమ్‌పి ఈటెల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిత్యారాధన సేవాకాలం ధ్వజకుంభ ఆరాధనలు, సుదర్శనహవానం, నిత్యపూర్ణాహుతి, తదితర పూజాకార్యక్రమా లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బీజెపి రాష్ట్ర కార్యదర్శి వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ స్వీకర్‌రావు, కార్పోరేటర్ కోడిచెర్ల మహేందర్, నియోజకవర్గం జనసేన పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, ఆలయ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్, బొంతు హరికృష్ణ, గుత్తికొండ రామకృష్ణ, కొక్కిరాళ్ళ ప్రకాష్‌రావు, కల్వల ఏడుకొండలు, రామారావు, సైదయ్య, పులిగోళ్ళ శ్రీలక్ష్మీయాదవ్, పాల్గొన్నారు.



శ్రీవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఈటెల రాజేందర్



పురవీధుల్లో జరిగిన శ్రీదేవి భూదేవి శ్రీవారి రథోత్సవ కార్యక్రమం

## వైభవంగా శ్రీవారి రథోత్సవం కార్యక్రమం

**సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:**

హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం బాలాజీ భవన్ 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారికి రథోత్సవం కార్యక్రమం పురవీధుల్లో అత్యంత వైభవంగా కన్నుల పండవగా జరిగింది. వేలాది మంది భక్తులు ఈ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రథాన్ని లాగడానికి భక్తులు పెద్ద ఎత్తున పోటిపడ్డారు. పురవీధులన్ని భక్తుల గోవింద నామస్మరణలతో మారుమ్రోగాయి. పురవీధుల్లో భక్తులు స్వామివారి బ్రహ్మరథం పట్టారు. తనవి తీర తిలకించి పునీతులైనమన్న సంతోషాన్ని పొందారు. సాయంత్రం 8 గంటలకు అశ్వవాహనంపై శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో ఘనంగా జరిగింది. రథోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు దేవాలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న టిటిడి డిప్యూటి ఇవో రమేష్‌బాబు, లోకల్ అడ్వయిజరీ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు త్రినాథ్‌బాబు, ఉద్యోగుల, సిబ్బంది భక్తులకు సేవలు అందించారు. సోమవారంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీవారికి పుష్పయాగం పెద్ద ఎత్తున జరగనున్నది.

## కంటోన్మెంట్‌లో సేవకుడిగా పనిచేస్తా

### ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, జూన్ 16 ప్రభాతవార్త:**

కంటోన్మెంట్ ప్రజలకు సేవచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా మని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం మోండా డివిజన్‌లోని మారేడ్‌పల్లి లేపాక్షి కాలనీ, 6వ వార్డులోని ఏ.ఎం.హెచ్.ఓ. కాలనీ ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కాలనీలు, బస్తీల్లో రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి సమస్యలు అస్త వ్యస్థంగా ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, రసీద్, కాలనీ ప్రతినిధులు రామారావ్, నర్సింహ, ప్రకాశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వెల్‌రిహాబులేషన్ నెట్వర్క్‌ను ప్రారంభించిన పౌరసరఫరాల డైరెక్టర్ ప్రసాద్

## లైవ్, వెల్ రిహాబులేషన్ నెట్వర్క్‌ప్రారంభం..

**పేట్‌బషీరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** సుచిత్ర సెంటర్‌లో లైవ్, వెల్ రిహాబులేషన్ నెట్వర్క్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ప్రసాద్ అన్నారు. ఆదివారం లైవ్, వెల్ రిహాబులేషన్ నెట్వర్క్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుచిత్ర చౌరస్తా సమీపంలో లైవ్, వెల్, రిహాబులేషన్ నెట్వర్క్, ఇండియాలో 7వ బ్రాంచ్ సుచిత్ర సమీ పంలో 4వ బ్రాంచ్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వారు మాట్లాడుతూ థెరపీ స్కూలోన్ల అనేక రకాలైన ప్లే స్కూల్ ప్లేతరఫీలు నేర్పిం చబడును ముఖ్యంగా అబ్‌లేషన్ థెరఫి, బిహేవర్ థెరఫీ, ప్లే తెరఫి, మ్యూజిక్ థెరఫీ మొదలగునవి విద్యార్థులకుఉపాధ్యాయులచే శిక్షణఇవ్వమడునని తెలిపారు.

## నగరంలో గంజాయి చాక్లెట్ల పట్టివేత

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** నగరంలోని మరోసారి చాక్లెట్ల రూపంలో గంజాయి పట్టుబడింది. ఉత్తరప్రదేశం నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా దిగుమతి చేసిన గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే, డ్రగ్స్ కట్టడిలో భాగంగా ప్రతి శనివారం రాత్రి సమయాల్లో శంషాబాద్ ప్రాంతంలో జరిగే పార్టీలు, ఈవెంట్లపై ఎక్సైజ్ పోలీసులతో డీటీఎఫ్ ఫోర్స్ బృందాలు తనిఖీలు నిర్వ హిస్తారు. తాజాగా నిర్వహించిన తనిఖీల్లో రూ.7లక్షల విలువ చేసే 1.65 కేజీల గంజాయి చాక్లెట్ల ప్యాకెట్లు పట్టుబడ్డాయి. నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన బ్యాస్ టూవీలర్‌పై అక్రమంగా ఈ గంజాయి చాక్లెట్లను తరలిస్తుండగా పట్టుకున్నారు. వాహనంతోపాటు అతడి వద్దనున్న చాక్లెట్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నిమిషం లేటైందని పరీక్షకు అనుమతించని యాజమాన్యం

### కన్నీటి పర్యంతమైన యువకులు

**యూసుఫ్‌గూడ, జూన్ 16, ప్రభాతవార్త :** ఎర్రగడ్డలోని శాంతినికేతన్ ఉమెన్స్ కాలేజీలో ఆదివారం యుపిఎస్‌సి ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహిం చారు. విద్యార్థులు ఎంతో ఓపికగా పరీక్షల కోసం ప్రిపేర్ అయి ఆదివారం పరీక్ష రాసేందుకు రాగా ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చారని కాలేజి యాజ మాన్యం పోలీసులు వారిని లోపలికి అనుమతించకపోవడంతో విద్యార్థులు ఎంతో నిస్సాహయతకు గురిఅయ్యారు. పోలీసులను ఎంతబ్రతిమాలి నప్పటికి అనుమతించక పోవడంతో కన్నీటి పర్యంతరమై అక్కడినుంచి తిరిగి వెళ్లారు.

# నేడు పాతబస్తీలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:**

ముస్లింలకు పవిత్రమైన బక్రీద్ పురస్కరించు కుని ఈ నెల 17వ తేదీన పాతబస్తీలోని మీర్ ఆలం, మాసాబ్‌ట్యాంక్, లంగర్‌హౌజ్ ఈద్‌గాహ్‌ల వద్ద వేర్వేరు సమయాలలో ఉదయం ఏడు నుంచి 11.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు. మీర్ ఆలం ట్యాంక్ వద్ద ట్రాఫిక్ ఆంక్షల వివరాలు ఇలావున్నాయి.

1. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్‌ల నుంచి ఈద్‌గాహ్‌వైపు ప్రార్థనల కోసం వచ్చే వారు తమ వాహనాలను సమీపంలో కేటాయించిన పార్కింగ్ కేంద్రాలలో నిలపాల్సి వుంటుంది. ఈ సమయంలో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు.

2. శివరాంపల్లి, హసన్‌నగర్ నుంచి ఈద్‌గాహ్ వైపు ప్రార్థనల కోసం వచ్చే వారు తమ వాహనా లను సమీపంలో కేటాయించిన పార్కింగ్ కేంద్రా లలో నిలపాల్సి వుంటుంది. ఈ సమయంలో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు.

3. కాలాపత్తర్, మీర్ ఆలం ట్యాంక్ ప్రాంతం నుంచి ఈద్‌గాహ్ వైపు ప్రార్థనల కోసం వచ్చేవారు వాహనాలను సమీపంలో కేటాయించిన పార్కింగ్ కేంద్రాలలో నిలపాల్సి వుంటుంది. ఈ సమయం లో ఈమార్గాల్లో సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు.

కాగా ఈద్‌గాహ్‌లో ప్రార్థనలు జరిగే సమయం లో ఆరాంఘర్ నుంచి పురానాపూల్ మార్గంలో రెండు వైపుల సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేస్తారు. ఇదే సమయంలో ఆర్టీసీ బస్సులు, భారీ వాహనా లను ఇతర మార్గాలగుండా మళ్లిస్తారు. ఈద్‌గాహ్ వద్ద ప్రార్థనలకు వచ్చేవారు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అత్యవసర సమయంలో 9010 203626 నంబర్‌కు ఫోన్‌చేయాలని సిటీ కొత్వాల్ కోరారు. ఇదే సమయంలో ట్రాఫిక్‌ఆంక్షలు అమలు లో వున్న సమయంలో వాహనదారులు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. మీర్ ఆలం ట్యాంక్‌వద్ద ఉదయం ఎనిమిది నుంచి 11.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి.




**మాసాబ్ ట్యాంక్ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షల వివరాలు**

కాగా మాసాబ్‌ట్యాంక్ ప్రాంతంలోని ఈద్‌గాహ్ వద్ద ప్రార్థనల నిమిత్తం ఈ ప్రాంతంలో ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మొహదీపట్నం నుంచి మాసాబ్ ట్యాంక్ మీదుగా బంజారాహిల్స్ వెళ్లే వాహనా లను ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు. లక్డికాపూల్ నుంచి మాసాబ్ ట్యాంక్ మీదుగా బంజారాహిల్స్ వెళ్లే వాహనాలను ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు. బంజారాహిల్స్ నుంచి మాసాబ్‌ట్యాంక్ వైపు వచ్చే వాహనాలను తాజ్‌కృష్ణ హోటల్, ఎర్రమంజిల్ రోడ్డు, ఖైరతాబాద్, పంజాగుట్ట వైపు మళ్లిస్తారు.

**లంగర్‌హౌజ్ వద్ద ట్రాఫిక్ ఆంక్షల వివరాలు**

లంగర్‌హౌజ్ ఈద్‌గాహ్ వద్ద ప్రార్థనల నిమి త్తం ఈ ప్రాంతంలో ఉదయం ఏడు నుంచి పది గంటలవరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నానల్ నగర్‌నుంచి ఆంధ్రా ఫ్లోర్‌మిల్‌వైపు వచ్చే వాహనా లను బలికా భవన్, లక్ష్మీనగర్ వైపు మళ్లిస్తారు.

ఎండి లైన్స్, బలికా భవన్ నుంచి మిలటరీ ఆసుపత్రి వైపు వచ్చే వాహనాలను ఎండి లైన్స్ వైపు మళ్లిస్తారు.

లంగర్‌హౌజ్ నుంచి మిలటరీ ఆసుపత్రి వైపు వచ్చేవాహనాలను మొగల్ కా నాలావైపు మళ్లిస్తారు.

# నేడే బక్రీద్.. జోరుగా పొట్టేళ్ల విక్రయాలు

**చార్మినార్, జూన్ 16 ప్రభాతవార్త :**

బక్రీద్ పండుగను ముస్లింలు సోమవారం ఎంతో ఘనంగా జరుపుకోనున్నారు. ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే రెండు పండుగలు రం జాన్, బక్రీద్. త్యాగానికి ప్రతీకగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారు. బక్రీదు పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ పాత బస్తీలోని చార్మినార్, మొగల్‌పుర, భవానీనగర్, కాలాఫత్తర్, బహదూర్‌పుర, మీర్‌చౌక్, బార్కాస్, చాంద్రాయణ గుట్ట, యాకుత్‌పుర, సంతోష్‌నగర్, ఫలక్‌నుమా, శాలిబండ, తాడ్‌బన్, కిషన్‌బాగ్, డబీర్‌పుర ప్రాం తాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పాతబస్తీలో మంచినీటి సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండ అన్ని చర్యలు తీసుకున్నామని చందూలాల్ బారా దరి డిజిఎం మహ్మద్ అబ్దుల్ హకీం తెలిపారు. చారిత్రక మక్కామసీదు, బహ దూర్‌పుర శివారులో ఉన్న చారిత్రక మీరాలం ఈద్గాలో ముస్లింలు సామూహిక ప్రార్దనలు నిర్వహించ నున్న సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డు శాఖ అధి కారులు అన్ని వసతులు కల్పించారు.

**పాతబస్తీలో జోరుగా గొర్రెలు, మేకల విక్రయాలు**

హైదరాబాద్ పాతబస్తీలో బక్రీద్ పండుగ సంద ర్భంగా వారం రోజుల నుంచి జోరుగా పొట్టేళ్లు, మేకల అమ్మకాలు జరుగుతున్నాయి. సాలార్‌జంగ్ మ్యూజియం రహదారి, మొగల్‌పుర, ఖిల్వత్, శాలిబండ, కిషన్‌బాగ్, తాడ్‌బన్, భవానీనగర్, పెట్లాబుర్జు రహదారి, చాంద్రాయణగుట్ట, బార్కస్, బాబానగర్, డబీర్‌పుర, నవాబ్‌సాహెబ్ కుంట, తీగలకుంట, సంతోష్‌నగర్, ఛాదర్‌ఘాట్, దారు షిఫా ప్రాంతాలలో వ్యాపారులు గొర్రెలు, మేక లను విక్రయిస్తున్నారు. పలుచోట్ల గొర్రెలు, పొట్టేళ్లను కేజీలలో అమ్ముతున్నారు. ముస్లింలు బక్రీద్ పండుగ రోజున ఖుర్బానీ ఇవ్వటం ఆన వాయితీ. బక్రీద్ పండుగకు కావలసిన గొర్రెలు, మేకలను ముస్లింలు ఆదివారం పెద్ద ఎత్తున కొను గోలు చేయటానికి తరలిరావటంతో పాతబస్తీలోని పొట్టేళ్లు, మేకలు విక్రయించే ప్రాంతాలు రద్దీగా కనిపించాయి.

తెలంగాణ, ఎపి, మహరాష్ట్ర, కర్ణా టకతో పాటు దేశంలోని నలుమూలలు నుంచి ఖరీదు చేసి తీసుకొచ్చిన పొట్టేళ్లు, గొర్రెలు, మేక లను వ్యాపారులు విక్రయిస్తున్నారు. యాభై కేజీల మేకలు, గొర్రెల ధర లక్ష రూపాయలు పలుకు తున్నది. హైదరాబాద్ పాతబస్తీలో జోరుగా గొర్రెలు, మేకల అమ్మకాలు కొనసాగుతున్నాయి.

## పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

### డిసిపి స్నేహ మెహ్రా

బక్రీద్ సందర్భంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని దక్షిణ మండలం డిసిపి స్నేహమెహ్రా తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భం గా పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవా లను జరుపుకుని తమ సహకారాన్ని పోలీసులకు అందించాలని తెలిపారు. దక్షిణ మండలం పరిధి లోని అన్నిప్రాంతాల్లో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని ఆమె తెలియజేశారు. ఈ కార్య క్రమంలో దక్షిణ మండలం అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్, జిహెచ్‌ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్నతో పాటు ఏసిపిలు, సిఐలు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

విక్రయానికి సిద్ధంగా వున్న పొట్టేళ్లు, మేకలు





మాట్లాడుతున్న క్రాంతికుమార్

## విద్యారంగ సమస్యలను పరిష్కారించాలి

**సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ఇండియన్ నేషనల్ యుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు పి.క్రాంతికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విద్యారంగ సమస్యలపై జరిగిన జనసభలో ఆయన ప్రసంగించారు. ముఖ్యంగా ప్రతి ఆదివారం పాఠశాలలు, కళాశాలలు, ఇనిస్టిట్యూట్‌లను బంద్ చేయాలని, ప్రతి కళాశాలలో అమ్మాయిలు ఉపయోగించే వాష్‌రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కాలేజీలో 8,9 గంటలకు మించి తరగతులను నిర్వహించరాదని, విద్యార్థులనుగాని, వారి తల్లిదండ్రులనుగాని యాజమాన్యాలు కొట్టినా, తిట్టినా, అవమానిస్తే 48 గంటలలోగా ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రతి కళాశాలలో యాజమాన్యాల ఆగడాలపై ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నెంబరును నోటీస్ బోర్డులో పెట్టాలని, టీచర్లు విద్యార్థులకు పాఠాలు చెప్పడం తప్ప మరొక పని కింద ఉపయోగించరాదని, సెలవు దినాలు అందరికి సమానంగా ఇవ్వాలని ఆయన కోరారు. విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జనసభలు నిర్వహించి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తామన్నారు. కళాశాలల యాజమాన్యాలు పై రూల్స్ ను పాటించకపోతే అన్ని పార్టీలు, సంఘాలతో కలిసి పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. జనసభలో పార్టీ నాయకులు లింగం, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్‌బజాజ్, హర్ష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు వివిధ సమస్యలను వివరించారు.

## అద్భుతంగా సాగిన సినీ సంగీతం, భరతనాట్య ప్రదర్శలు

**చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:** సుస్వర సుగుణ కళాభారతి నిర్వహణలో రవిమన్య ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి, చిన్నారుల భరతనాట్యం, మిమిక్రి సాంస్కృతిక కార్యక్రమాలు, చంద్రమౌనేష్ 2వ జయంతి కార్యక్రమం ఆదివారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథులుగా బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, మల్లెపూల వెంకటరమణ పాల్గొని గాయనీ గాయకులను, నృత్యాలు ప్రదర్శించిన వారిని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వినయ కుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు సౌభాగ్య లక్ష్మి, గోపాల్, లక్ష్మీ, నృత్యకళాకారులు, చిన్నారులు చేతన, లాస్య, చెక్రిక, చైత్ర, లోహిత, సుచరిత, ఆర్య, వినీత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ



మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

**సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** జన్మతా గాని, వివిధ ప్రమాదాల కారణంగా వైకల్యం పొందిన వారికి నారాయణ సేవా సంస్థాన్ ఉదయపూర్ తన ఔదర్యాన్ని చాటుకుందాని ఇది గొప్ప సేవా కార్యక్రమం అని చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కొనియాడారు. వికలాంగుల కోసం నారాయణ సేవా సంస్థాన్ ఆదివారం కింగ్‌కోఠిలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కృత్రిమ అవయవాల పంపిణి కార్యక్రమాన్ని బిజెపి నాయకురాలు మాధవీలతతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఉదయపూర్‌కు చెందిన నారాయణ సేవా సంస్థాన్ ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డును గెలుచుకున్నదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో సంస్థాన్ అంతర్జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ కైలాష్‌చంద్ర అగర్వాల్, ట్రస్టీ దేవేంద్ర చౌబిస్, ప్రతినిధులు జస్మత్‌పటేల్, అల్కాచౌదరీ, భగవాన్‌ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు వందలాది మందికి సంస్థాన్ కృత్రిమ అవయవాలను పంపిణీ చేసింది.

## నాన్ టీచింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మాట్లాడుతున్న ఎం.డి.యూసఫ్

**సైఫాబాద్, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మైనార్టి రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్‌గా పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, బీమా, ఈఎస్ఐ, కనీస వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో మైనార్టి రెసిడెన్షియల్ పాఠశాలలతోపాటు ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియన్ పాఠశాలల్లో కూడా 12 వేల మంది నాన్ టీచింగ్‌లో పనిచేస్తున్నారని, వీరంతా వెట్టి చాకిరి చేస్తున్నారని, కనీస వేతనాలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఎఐటియుసి భవన్‌లో తెలంగాణ మైనార్టి రెసిడెన్షియల్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎం.డి.యూసఫ్ మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభంలో అనేక మందిని తొలగిస్తున్నట్లుగా ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిందని దీన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చేటప్పుడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, కార్యదరు్శ సమ్మయ్య నందూరి కరుణకుమారి మాట్లాడుతూ గత 12 నెలలుగా కార్మికులకు బకాయిపడ్డ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, ఫిరోజ్, కె.రేణుక, ఎం.డి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఎంపీ ఈటల రాజేందర్

**కంటోన్మెంట్, జూన్ 16 ప్రభాతవార్త:** మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, గురు ద్వార్ టెంపుల్ ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుద్వార్ ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపి ఎంపీ ఈటెలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు పిట్ల నాగేశ్, చిన్న వీరయ్య, కొంతం నరేశ్, విజయరామరాజు, శ్రీనుముదిరాజ్‌తో పాటు గురు ద్వార్ డెంపుల్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ దీపిక తదితరులు

# నగరంలో విస్తరిస్తున్న హైటెక్ వ్యభిచారం

- టెక్నాలజీని ఉపయోగించుకుని పెట్రేగిపోతున్న అక్రమార్కులు..
- పోలీసుల కన్నుగప్పి రకరకాల పద్ధతులలో అవినీతి పనులు..
- పోలీసులు గ్రహించే లోపు మరో పద్ధతిలో అక్రమ కార్యకలాపాలు..
- పట్టుబడినా మళ్ళీ బయటకు వచ్చి అదే వ్యాపారం..
- అక్రమార్కులు వాడుతున్న టెక్నాలజీ చూసీ తలలు పట్టుకుంటున్న పోలీసులు

**పంజగుట్ట, జూన్ 16 (ప్రభాతవార్త):**
నగరంలో నానాటికీ హైటెక్ పద్దతిలో వ్యభిచార కార్యకలాపాలు మితిమీరిపోతున్నారు. పోలీసులకూ అంతుచిక్కకుండా రకరకాల పద్ధతుల్లో వీరు అక్రమ చర్యలను కప్పిపుచ్చుకుంటూ యధేచ్ఛగా పనులు కొనసాగిస్తున్నారు. వీటికోసం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులకే సవాల్‌గా మారుతున్నారు. గతంలో అయితే గుట్టుచప్పుడు కాకుండా ఇలాంటి వ్యాపారాలు చేసుకునే వారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి పట్టుకునే వారు. ఇపుడు అక్రమార్కులు నయా ట్రెండ్ ఫాలో అవుతూ రోజుకొక స్థావరం మారుస్తూ ఎవరికీ అందనంత ఎత్తులో రోజూ లక్షలు దాటి కోట్లలో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నదని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సీనియర్ పోలీసు అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా నగరంలోని సోమాజీగూడ, పంజగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ప్రాంతాల్లో ఈ మధ్యకాలంలో ఈ తరహా సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయనేది బహిరంగ రహస్యమే. గురువారం సోమాజీగూడలోని ఓ ప్రముఖ హోటల్‌లో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయగా వారికి విస్తుగొలిపే రీతిలో అక్కడి వాతావరణం కనిపించింది. అక్కడ విటులు, వ్యభిచారిణులు, బ్రోకర్లు పట్టుబడడం ఒక ఎత్తు అయితే వారి దగ్గర స్వాధీనం చేసుకున్న నగదు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, చెక్‌బుక్‌లు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ పే, గూగుల్ పేలాంటి నగదు లావాదేవీలు దాటిపోయి పెద్ద మొత్తంలో వారికి నగదు చెల్లించాల్సి రావడంతో తాము ఈ పద్దతుల ద్వారా నగదు చెల్లింపులు జరుపుతున్నట్లు విటులు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దొరికినవాడు మాత్రమే దొంగ అని ఈ తరహా కార్యకలాపాలను ఆపుచేయడం ఎవరివల్ల కాదని, తమకు స్పష్టమైన సమాచారం వస్తే దానిని ధృవీకరించుకున్న తర్వాత మాత్రమే ఇలాంటి పెద్ద హోటళ్లలో దాడులు చేయగలుగుతామని లేకుండా ఆ ఛాయలకు తాము వెళ్ల లేమని పోలీసులు అంతర్గత సంభాషణలలో వ్యాఖ్యానిస్తున్నారు. ఆధునికటెక్నాలజీని ఉపయోగించుకుని రకరకాల పద్ధతుల ద్వారా వీరు తమపనులు చేయడం పోలీసులకే సవాల్‌గా మారుతున్నది. పొరపాటున పట్టుబడిన వారు కూడా జైలు నుండి బెయిల్‌పై వచ్చి ఇదేపంథాను కొనసాగించడానికి కారణం ఈజీ మనీకి అలవాటు పడి వ్యసనాలకు బానిస అవడమే ప్రధాన కారణమని బంజారాహిల్స్ నివాసి, అడ్వకేట్ ఒకరు వ్యాఖ్యానించారు.

**హాస్టళ్లే అడ్డాలు...**

ఇతర ప్రాంతాల నుండి అమ్మాయిలను నెలవారీగా వారికి ఇంతమొత్తం చెల్లించి నగరంలోని పలు ప్రాంతాల్లోని హాస్టల్స్, పీజీలలో ఉంచుతున్నారు, ఆన్‌లైన్‌లో వారి వివరాలు, ఫొటోలను ఉంచి విటులను ఆకర్షించి ప్రధాన హోటళ్లకు వారిని పంపుతారని సంజీవరెడ్డినగర్‌లో ఓ పీజీ లో పనిచేసే వర్కర్ ఒకరు తెలిపారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లలో డే డ్యూటీ, నైట్‌డ్యూటీ పేరుతో ఎపుడుపడితే అపుడు వచ్చే సౌకర్యం ఉండడంతో వారు యధేచ్ఛగా రాకపోకలు సాగిస్తూ బయట అక్రమ కార్యకలాపాలు సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఇక్కడ బ్రోకర్లు ఎవరూ డైరక్ట్‌గా కలవకుండా ఆన్‌లైన్ ద్వారా ముందుగా నగదు తీసుకున్న తర్వాత పోలీసులు కనిపెట్టని సురక్షిత ప్రాంతానికి వీరిని సరఫరా చేస్తూ ఉంటారు. సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ఒకటి ఏర్పాటు చేసుకుని భారీఎత్తున ఈ దందా నడుపుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే వారు ఒకరు, మరోపక్క వీరిని సరఫరా చేసే టీమ్‌లు బయట వెయిట్ చేస్తుంటాయి.. మళ్లీ వీరిని గూటికిచేర్చేవరకు వీరిదే బాధ్యత అని, ప్రతిదీ పక్కా ప్లాన్‌తో వీరు తమ పనులు చక్కబెడుతుంటారని టాస్క్‌ఫోర్స్‌లో పని చేసే కిందిస్థాయిఉద్యోగి ఒకరు వెల్లడించారు. ముఖ్యంగా వీరు స్టార్ హోటళ్లు, ఖరీదైన అతిధి గృహాలతో పాటు నగర శివారు ప్రాంతాలలోని ఫాం హౌస్‌లను తమకు ఇబ్బందిలేని స్థావరాలుగా ఎంచుకుంటారు.

**మేల్ క్లబ్‌లకు భలే గిరాకీ...**

నగరంలో ఇపుడు మేల్ ప్రాస్టిట్యూట్స్‌కు యమా గిరాకీ పెరిగింది. వీటికోసం ఏకంగా ప్రైవేట్ క్లబ్‌లు, ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకుని మరీ తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. పంజగుట్ట, బంజారాహిల్స్, హైటెక్‌సిటీ పరిసర ప్రాంతాలలో వీరికి కొన్ని పిన్ పాయింట్స్ ఉంటాయి. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం ఫలానా ప్రాంతంలో పాయింట్‌కు చేరుకుని సెకన్‌లలో వారిని అక్కడ నుండి తరలిస్తుంటారు. వీరికోసం సైలెంట్ క్లబ్స్ లాంటి రకరకాల పేర్లతో వీరు గ్రూప్‌లను నడుపుతుంటారు. సిటీలో వెస్టర్న్ కల్చర్ పేరుతో విస్తరిస్తున్న ఈనయా గలీజ్ వ్యవహారం ఇపుడు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నదంటే అతిశయోక్తి కాదు. ఇలా నగరంలో శాఖోపశాఖలుగా విస్తరిస్తున్న హైటెక్ వ్యభిచార కార్యకలాపాలను సమూలంగా ఆటకట్టించాలంటే సిటీ పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సిటీ పోలీస్‌యాక్ట్‌లో సవరణలు చేపట్టి ఈ రంగంలో పేట్రేగిపోతున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటే కొంతమేర అయినా ఫలితం ఉంటుందని నగర వాసులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 16, ప్రభాతవార్త**

కెపిహెచ్‌బి కాలనీ డాక్టర్ రావుస్ ఈఎన్‌టీ వైద్యశాలలో ఫాదర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కెపిహెచ్‌బి కాలనీలోని డాక్టర్ రావుస్ ఈఎన్‌టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసిన చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఫాదర్స్‌డేవేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకకు ముఖ్య అతిథులుగా వైద్యశాల చైర్మన్ డాక్టర్ జి.వి.ఎస్.రావు, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్యరావు, డైరెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారులతో కలిసి కేక్ కట్‌చేసి, ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారులకు గిఫ్ట్‌లను (స్కూల్ బ్యాగ్, కంపాక్స్, లంచ్‌బాక్స్, పెన్సిల్లతో కూడిన కిట్)ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు మాటలు రాకపోవడానికి ప్రధానమైన కారణం పుట్టుకతోనే చిన్నారుల చెవిలో లోపాలు ఉండడమేనని, చెవికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించి అనుభవజ్ఞులైన డాక్టర్లతో శస్త్ర చికిత్స చేయిస్తే మాటలురాని చిన్నారులు తిరిగి మామూలు మనుషుల్లా మాట్లాడగలుగుతారని ఆ పిల్లల మొహాల్లో చిరునవ్వు కనిపిస్తుందని అన్నారు. మాటలు రాని చిన్నారులలో లోపాలను సకాలంలో గుర్తించి సరైన శస్త్ర చికిత్సలు చేయించాలని వారికి బంగారు భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులను కోరారు. సమాజంలో ఎందరో చిన్నారులు మూగ చెవిటి సమస్యలతో బాధపడుతున్నారని వారందరికీ సేవ చేయాలన్న సంకల్పంతో రావు ఈఎన్‌టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు వైద్యశాలలో 50మందికి పైగా పేద చిన్నారులకు ఉచితంగా అత్యాధునిక వైద్య పరికరాలతో అనుభవజ్ఞులైన డాక్టర్ రావు పర్యవేక్షణలో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి తిరిగి మాటలు వచ్చేలా చేయడం జరిగిందన్నారు. వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో పేదలకు మరిన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టరున్ల, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చిన్నారులతో ఆసుపత్రి నిర్వాహకులు ఈఎన్‌టి డాక్టర్ జి.వి.ఎస్.రావు, సిబ్బంది

# ఆటోమేటిక్ ఓటీపీ ఫిలప్ ద్వారా రూ.4లక్షలు దోపిడీ

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:**

కెవైసీ అప్‌డేట్ చేసే పేరుతో సైబర్ నేరగాళ్ళు రూ.4లక్షలు కాజేసిన ఘటన ఆదివారం వెలుగు చూసింది. సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం, నగరానికి చెందిన మహిళ(56)కు కెనరా బ్యాంకులో ఖాతా ఉంది. ఇటీవలె ఆమెకు కెవైసీ అప్‌డేట్ చేయవలసిందిగా, లేకుంటే ఆమె ఖాతా బ్లాక్ చేయబడుతుందంటూ కెనరా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ పేరుతో మెసేజ్ వచ్చింది. అందులో కెవైసీ అప్‌డేట్ చేయడానికి కస్టమర్ కేర్ నెంబర్ పేరుతో ఒక నకిలీ నెంబరు ఇచ్చారు. దాంతో ఆ నెంబరుకు బాధితురాలు ఫోన్ చేసి తన కేవైసి అప్‌డేట్ చేయవలసినదిగా కోరింది. ఆమెతో ఫోన్లో మాట్లాడిన నకిలీ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ ఒక లింకు పంపగా, బాధితురాలు దానిని క్లిక్ చేసింది. దాంతో ఆ లింక్ లోడ్ అయ్యి ఆమె ఖాతాలోంచి రూ.4,50,000 నకిలీ కస్టమర్ కేర్ మోసగాడికి బదిలీ అయిపోయాయి. అంతే కాకుండా ఆమె ఫోన్లో ఓటీపీలు ఆటోమెటిక్‌గా తీసుకోబడడంతో ఈ సైబర్ దోపిడీ జరగడానికి మార్గం సులువుగా మారింది. దాంతో బాధితురాలు నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె డబ్బు రికవరీ చేసే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

**పోలీసు వారి సూచన:**

వివిద సాఫ్ట్‌వేర్‌ల సాయంతో బ్యాంకు అధికారిక మెసేజిల రూపంలో నకిలీ సందేశాలను పంపుతూ సైబర్ నేరగాళ్ళు వల వేస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. అటువంటి మెసేజిలను నమ్మకుండా, అవసరమైతే బ్రాంచికి వెళ్ళే కేవైసీ అప్‌డేట్ తదితర పనులు చూసుకోమన్నారు. ప్రజలు తమతమ చారవాణులలో ఆటోమేటిక్ ఓటీపీ ఫిలప్ ఆప్షన్‌ను డిజేబుల్ చేయమని సూచించారు. తమ ప్రమేయం లేకుండా ఓటీపీ నెంబరు దానంతటదే ఫిల్ అయ్యేలా చేసే ఆప్షన్‌ను సైబర్ నేరగాళ్ళు ఆసరాగా తీసుకున్నట్లు తెలిపారు. ఓటీపీ అనేది భద్రతా సేవ అని, తమ ఖాతాలోని నగదుని బదిలీ చేసేటప్పుడు ఖాతాదారుని దృవీకరణ కోసం, సైబర్ దోపిడీలు అరికట్టే సాధనంగా రూపొందించబడినదనీ, దీనిని ఆటోమేటిక్ ఫిలప్ జరిగేలా పెట్టడం వల్ల సైబర్ నేరాలకు ఆస్కరముందని సైబర్ పోలీసులు తెలియజేశారు. అంతే కాకుండా ఓటీపీలను, సీవీవీ నెంబర్లను బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ చేసిన ఎవ్వరికి చెప్పవద్దని పేర్కొన్నారు. కేవైసీ చేసుకోకపోతే మీ ఖాతాలు బ్లాక్ అయిపోతాయని ప్రజలను కంగారు పెట్టి వారు డబ్బు దోచుకుంటారని, ఇటువంటి ఫేక్ ఫోన్ కాల్స్ ను నమ్మవద్దని చెప్పారు. ఏదైనా సైబర్‌నేరం సంభవించి డబ్బు దోపిడీ జరిగితే ఆలస్యం చేయకుండా 1 9 3 0కి ఫోన్ చేసి సమాచారమిచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం తప్పనిసరి అంటూ పోలీసులు సూచించారు.

# 18వ తేదీ నుంచి వసంతక్క, ప్రసాద్ వర్ధంతిసభలు

**సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:**

లైసెన్స కూర రాజన్న హంతక ముఠా జరిపిన కాల్పుల్లో అమరులైన కామ్రేడ్స్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కల 19వ వర్ధంతి సభలను ఈ నెల 18వ తేదీ నుంచి 25వ తేదీవరకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారిగా సభలు, సమావేశాలు నిర్వహించి, విప్లవకారుల ఐక్యతకు, బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేయాలని సిపిఐ (ఎంఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటి ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, ఐఎఫ్‌టియు (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, భారత ప్రగతి శీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత తదితరులు ఈ వర్ధంతి సభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ విప్లవ ప్రతిఘటనోద్యమం పెడతోవ పట్టి బలహీనపడటానికి వివిధ సంస్థల విచ్ఛిన్నతకు కారకుడు జనశక్తి కూర రాజన్న ఆరోపించారు. దోపిడీ, పీడన, అణిచివేతలేని సమ సమాజ నిర్మాణానికి వందలాది మంది కామ్రేడ్స్ తమ ఆత్మ బలిదానాలతో బలమైన సిపిఐ (ఎంఎల్) పార్టీగా నిర్మితమవుతున్న క్రమంలో అతను అనుసరించిన విప్లవ వ్యతిరేక అన్యవర్గ దోరణులు భారత విప్లవాన్ని తీవ్రంగా నష్టపరిచాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ, సైద్ధాంతిక నిర్మాణపరమైన అంతర్గత పోరాటంలో నిలబడలేక విప్లవ సాంస్కృతిలో రౌడియిజం, గుండాయిజాన్ని చొప్పించారని వారు ధ్వజమెత్తారు. పార్టీలో ముందుకు వచ్చిన ప్రజాస్వామిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రాజన విప్లవ వ్యతిరేకులు, అరాచకాలు, ఇన్‌ఫార్మర్ల పేరిట అంతమొందించే సంస్కృతిని పెంచి పోషించారని ఆరోపించారు. ఇప్పటికైనా అతను పుల్లారెడ్డి వారసుడిగా నిలబడి విప్లవ అభిమానులకు, ప్రజానీకానికి క్షమాపణలు చెప్పి విప్లవ నిబద్ధతను చాటుకోవాలని వారు కోరారు. లేకపోతే చరిత్ర కూర రాజన్నను క్షమించదని వారు హెచ్చరించారు.




మాట్లాడుతున్న మల్లేపల్లి ప్రభాకర్



ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## ప్రశాంతంగా ముగిసిన న్యూక్లబ్ ఎన్నికలు

### ఏక గ్రీవంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్

**కంటోన్మెంట్, జూన్ 16 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఫ్యామిలీ న్యూ క్లబ్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. క్లబ్‌లో 2200 మంది క్లబ్ సభ్యులు ఉండగా క్లబ్ అధ్యక్షునిగా నోముల ప్రకాశ్ రావ్ ఏక గ్రీవంగా ఎన్నికైయ్యారు. కమిటీ మెంబర్లుగా మూడు స్థానాలకు, 5 స్థానాలకు కిరణ్ కుమార్ కచం, నరేశ్‌రాజ్ ఎస్. ప్రియాంక ఎల్, వెంకట్ సాయికుమార్ ఎం, వినేయ్ కుమార్ ఐదుగురు కమిటీ మెంబర్లుగా పోటీ చేశారు. ఏక గ్రీవంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్ 3వసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం. ఎన్నికైన కమిటీ సభ్యుల పదవి కాలం సంవత్సరం పాటు ఉంటుందన్నారు.

## బాలికలు సైన్సు,టెక్నాలజీ రంగాలలో అభివృద్ధి సాధించాలి

### నాప్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్



బాలికలతో నాప్ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్,వి.పర్వతాలు

**చార్మినార్,జూన్ 16 ప్రభాతవార్త :** పాతబస్తీ దూద్‌బౌలి అశ్రిత్ హోమ్‌లో ఆదివారం ఎన్ఎపి ఆధ్వర్యంలో ఫాదర్స్ డే కార్యక్రమం జరిగింది. అశ్రిత్ హోంకు చెందిన బాలికలకు నాప్ తరుపున ఆయన నోట్ పుస్తకాలతో పాటు ఇతర వస్తువులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నాప్ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే సైన్సు, టెక్నాలజీ రంగాలలో ఉన్నతిని సాధించవల సిన అవసరం ఉందని తెలిపారు. అశ్రిత్ హోంకు చెందిన బాలికలకు నాప్ తరుపున ఆయన నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులతో పాటు ఇతర వస్తువులు అందజేశారు. గత పది సంవత్సరాలు నుంచి అశ్రిత్ హోం చిన్నారులకు విద్య,వైద్యం,పౌష్టికాహార విషయంలో సహాయ సహకారాలు అందిస్తున్న నాప్ సంస్థకు అశ్రిత్ ప్రోగ్రామ్ మేనేజర్ వి.పర్వతాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాప్ ఫౌండేషన్ సభ్యులు కందుల నేహ,కందుల అరుణ జ్యోతి, క్యాకెవెస్ విక్రమ్, అశ్రిత్ సంస్థ సిబ్బంది షేక్ రమీజా బేగం,గోరెల్లి శిరీష, బి.మమతతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులలో పాతబస్తీ కాంగ్రెస్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

**చార్మినార్, జూన్ 16 ప్రభాతవార్త :** నామినేటెడ్ పదవులలో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానాన్ని పాతనగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. పాతనగరంలో గత నలభై సంవత్సరాలు నుంచి కాంగ్రెస్ పార్టీ పటిష్టతం కోసం ఎంతో మంది కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి రావటంతో కాంగ్రెస్ నాయకులు ఎంతో సంతోషంలో ఉన్నారు. పార్టీ కోసం పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు పోరాటాలు చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు నామినేటెడ్ పదవులను అశిస్తున్నారు. పాతబస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్, అల్లం భాస్కర్, జె.రాజారత్నం, సయ్యద్ ముజాహిద్ హుస్సేనీ, జె.నర్సింగరావు, పర్వతాల రాజేందర్, రాజేష్ వాల్మీకి, పురుషోత్తం గుప్తా, మూసా కాశిం, సయ్యద్ ఇక్బాల్,వెంకటేష్ ముదిరాజ్, కె.వెంకటేష్, ఆర్ అశోక్ రెడ్డి, ఓం ప్రకాష్‌శర్మ, కె.ప్రభాకర్‌రెడ్డి, కృష్ణకుమార్, శ్యాంరావు ముదిరాజ్‌తో పాటు చాలా మంది నాయకులు పాతనగరంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి అహర్నిశలుపాటు పడుతున్నారు. కాగా నామినేటెడ్ పదవులను భర్తీ చేసే సమయంలో ఈ సారి హైదరాబాద్ పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ నాయకులు పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. పాతనగరంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,కార్పొరేటర్లు లేరు. నామినేటెడ్ పదవులలో కాంగ్రెస్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని కోరుతూ పార్టీ అధిష్టానంతో పాటు హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రికి వినతి పత్రాలు అంద జేసినట్లు సమాచారం.

# గచ్చిబౌలిలో కిడ్నాప్ కలకలం

### ఎస్ఓటీ పోలీసుల పేరుతో ఇద్దరు వ్యాపారుల కిడ్నాప్

### పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** ఎస్ఓటీ పోలీసుల పేరుతో గుర్తు తెలియని 15 మంది దుండుగలు ఇద్దరు వ్యాపారులను కిడ్నాప్ చేసిన ఘటన గచ్చిబౌలి ప్రాంతంలో చోటుచేసుకుంది. గతంలో వ్యాపార భాగస్వామితో చేసిన లావాదేవీలు బాధితుడిని కిడ్నాప్‌కు దారితీశాయి. వివరాల్లోకి వెళ్తే, కిక్‌స్టార్ట్ సంస్థ ఎండీ సాయిగుప్తాను, అదే సంస్థలో పని చేస్తున్న సేల్స్ కోఆర్డినేటర్ సతీష్ రెడ్డినీ ఎస్ఓటీ పోలీసులమంటూ చెప్పి గుర్తు తెలియని దుండుగల గుంపు గచ్చిబౌలి నుంచి కిడ్నాప్ చేశారు. బాధిత వ్యాపారవేత్త భార్య ఫిర్యాదుతో కిడ్నాప్ విషయం వెలుగులోకి రాగా, విషయం పోలీసులకు తెలియడంతో బాధితులను దుండుగలు వదిలిపెట్టారు. గతంలో బాధితుడు సాయిగుప్తా, గౌతం బవిరిశెట్టితో కలిసి వ్యాపారం చేశాడు. ఇద్దరి మధ్యా వ్యాపారపరంగా విభేదాలు తలెత్తడంతో సాయిగుప్తా గచ్చిబౌలిలోని సొంతంగా కిక్‌స్టార్ట్ పేరుతో కంపెనీని నిర్వహిస్తున్నాడు. కాగా ఈ నెల 14న రాత్రి 8:00గంటల సమయంలో సాయిగుప్తా తన కార్యాలయంలో పని ముగించుకుని, సతీష్‌రెడ్డితో కుకట్‌పల్లికి తన కారులో బయలుదేరగా, మార్గం మధ్యలో కొండాపూర్ ఆర్‌టీఎ కార్యాలయం వద్ద వీరి కారుని వెనుక నుంచి ఫార్చ్యూనర్ ఐ20 కారుతో ఢీకొట్టిన 15 మంది దుండుగలు, బాధితులిద్దరినీ బలవంతంగా తమ కారులో ఎక్కించుకుని పరారయ్యారు. వీరిలో ప్రధాన నిందితుడిగా పాత భాగస్వామి భవిరి గౌతం ఉన్నట్లు సమాచారం. తన అనుచరులతో కలిసి సాయిగుప్తాని పథకం ప్రకారం కిడ్నాప్ చేసినట్లు తెలిసింది. కిడ్నాప్ అనంతరం బాధితులిద్దరినీ జగద్గిరి గుట్ట నిర్మానుష్య ప్రదేశానికి తీస్కెళ్ళి దాడి చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి రూ.4కోట్లు ఇవ్వకపోతే బాధితులను చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. అక్కడి నుంచి వికారాబాద్‌లోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి మరోసారి భౌతికంగా చేసి విచక్షణా రహితంగా కొట్టారు.

ఇక ఆలస్యం చేయకుండా బాధిత కుటుంబ సభ్యులు గచ్చీబౌలీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈవిషయం తెలుసుకున్న గౌతం, అతడి అనుచరులు బాధితుల నుంచి బలవంతంగా బాండ్ పేపర్లపై సంతకాలు చేయించుకుని, వికారాబాద్ రోడ్డు మీద ఇద్దరినీ వదిలి వెళ్ళిపోయారు. వికారాబాద్ నుంచి నగరానికి వస్తున్న నిందితుడు గౌతం భవిరిని పోలీసులు దారిలోనే ఆపి అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు 15 మంది కిడ్నాప్ గ్యాంగ్‌లో ఒక రౌడీ షీటర్ కూడా ఉన్నట్లు గుర్తించారు.


చిన్నంగి వెంకటేశంను సన్మానిస్తున్న కావలి గణేష్ తదితరులు

## నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా చిన్నంగి వెంకటేశంముదిరాజ్

**దుండిగల్, జూన్ 16 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గ్రామానికి చెందిన చిన్నంగి వెంకటేశంముదిరాజ్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పిషరీస్ కో-ఆపరేటివ్ వెల్ఫేర్ కమిటి చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈమేరకు మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్ అదివారం వెంకటేశం నివాసానికి వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తున్న వెంకటేశం మరిన్ని ఉన్నతస్థానాలను అందుకోవాలని అభిలషించారు. కార్యక్రమంలో మాజి ఎంపిటిసి బండారి మహేష్, నాయకులు ఆకుల ప్రేమ్‌కుమార్, దొంతి మహేశ్‌ముదిరాజ్, మైలారం యాదగిరి, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** విద్యార్థులు చురుగ్గా ఉంటూ సృజనాత్మకతతో ఆలోచించాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంచిపెట్టారు. బాగ్‌అంబర్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారీగా తరలి వచ్చిన వివిధ జిల్లాల పార్టీ నాయకులు, విహెచ్ ఆత్మీయ సన్నిహితులు, అభిమానులు, ఎందరో పాఠశాల విద్యార్థులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. వి.హనుమంతరావు కేక్ కట్ చేసి విద్యార్థులుకు తినిపించారు. అనంతరం టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో, కార్యక్రమంలో పాల్గొన్న వివిధ స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను, స్టేషనరీ సామగ్రినీ పంచివారు విద్యలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

## కురుమ సంఘం అభివృద్ధికి సభ్యులు చొరవచూపాలి


మాట్లాడుతున్న కురుమ సంఘం సభ్యులు

**అత్తాపూర్ జూన్16,ప్రభాతవార్త :** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సమావేశం ఆదివారం సంధ్యానగర్ కాలనీలో నిర్వహించారు.సమావేశంలో సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్‌కురుమ మాట్లాడుతూ... సంఘంలోని సభ్యులంతా సంఘం అభివృద్ధికి మరింత చొరవ చూపాలని కోరారు. బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని కురుమ కులస్తుల అందరిని సంఘంలో సభ్యులుగా చేర్చాలని కోరారు.సంఘం ఆధ్వర్యంలో చేపట్టే ప్రతికార్యక్రమానికి విధిగా హాజరు కావాలన్నారు.ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ...జూలై నెల నుండి ప్రతినెల సంఘం సమావేశాన్ని నిర్వహించనున్నటున్ల తెలిపారు.ప్రతినెల సంఘం సభ్యులు ఈ సమావేశాలకు హాజరు కావాలన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మల్లేష్ కురుమ,కార్యదర్శి బాబురావు కురుమ,ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ కురుమ, సభ్యులు జగదీష్ కురుమ, కృష్ణయ్య కురుమ పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**పేట్ బషీరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త :** వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోతవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్యచారి, ముఖ్య సలహాదారులు బాలరాజ్‌చారి, సలహాదారులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చారి, ఉపాధ్యక్షులు రమేష్‌చారి, వీరేశంచారి, సంయుక్త కార్యదర్శి నారాయణచారి, కోశాధికారి ఆంజనేయులుచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, భరత్ పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకలకు ఇతర రాష్ట్రాల నుంచి మేకలు

**కంటోన్మెంట్,జూన్ 16 ప్రభాతవార్త:** బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లి పెన్షన్‌లైన్ ప్రాంతానికి చెందిన ముస్లిం మైనార్టీలు కర్నాటక, పంజాబ్, మహారాష్ట్ర, అజ్మీర్, గుంటూరు ప్రాంతాల నుంచి తీసుకు వచ్చిన పోటేళ్లను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు షకీబ్, షరీఫ్, ఎం.ఏ.ఖయుం తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి కవి జల్ది విద్యాధరరావు

**చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:** రచయిత జల్ది విద్యాధరరావు రచనలు గోదావరి నదీ పరవళ్ళుతొక్కుతున్నట్లు ఉండడంతో పాటు పదాల పొందిక ఎంతో అద్భుతంగా ఉంటుందని ప్రముఖ కవులు, సాహితీవేత్త, రచయిత్రులు అభిప్రాయపడ్డారు. విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జల్ది విద్యాధరరావు రచించిన అంతరంగపు భాష, తోటమాలి మాలిమి రెండు పుస్తకాలు ఆంగ్ల అనువాదకులు కె.రవీంద్రాచారి రచించిన ఆంగ్ల అనువాద పుస్తకాలు 'వాయిస్ ఆఫ్ సోల్, ది గార్డెనర్స్ లౌ' ఆవిష్కరణ సభ ప్రముఖ కవి, విమర్శకులు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ హిందీ అనువాధకులు, కవి ప్రొఫెసర్ జివి.రత్నాకర్, ప్రముఖ రచయిత్రి, కుసుమ ధర్మన్న ఫౌండేషన్ అధ్యక్షురాలు రాధాకుసుమ మాట్లాడారు. జల్ది విద్యాధరరావు రచనల్లో ప్రేమతత్వం తొణికిసలాడుతుంటుందని, ముఖ్యంగా అర్దవంతంగా రచనలు ఉంటాయన్నారు. ప్రముఖ కవయిత్రి, సమీక్షకురాలు విమలసాహితీ సహ సంపాదకులు మంజుల సూర్య, ప్రముఖకవులు కె.శ్రీనివాస్‌గౌడ్, సిరికొండ నరసింహ రాజు పాల్గొనగా పుస్తకాలను ప్రముఖ ఆంగ్ల కవయిత్రి కొల్లా కృష్ణ మాధవి సమీక్షించారు. కార్యక్రమానికి ముందు 'ఐచ్ఛికం' అంశంపై కవిసమ్మేళనం జరిగింది.


గ్రంథాలను ఆవిష్కరిస్తున్న కృష్ణ, రాధాకుసుమ, రత్నాకర్ తదితరులు

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి


ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులతో ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు

**మల్కాజిగిరి, జూన్ 16 ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఓల్డ్ మల్కాజ్‌గిరిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియపారు. వైశ్యుల ఎన్నో సంవత్సరాల కల అయిన ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేద వైశ్యులకు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవులను ఆర్యవైశ్యులకు అందే విధంగా కృషి చేస్తానని, దేశ వ్యాప్తంగా 17 కోట్ల మంది వైశ్యులను ఏకం చేయడమే అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ లక్ష్యం అని అన్నారు. అధ్యక్షుడిగా పాత శ్రీనివాస్ గుప్త, కార్యదర్శిగా అలంపల్లి సురేష్‌గుప్త, కోశాధికారి బివిఎస్ గుప్త, మహిళ విభాగం అధ్యక్షురాలుగా గీతరాణి, కార్యదర్శిగా ఉమా మహేశ్వరి కోశాధికారిగా శారదలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బీజేపీ నాయకులు ప్రభుగుప్త, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద నాగభూషణంగుప్త, జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌గుప్త, ఐవిఎఫ్ తెలంగాణ కార్యదర్శి పబ్బ చంద్రశేఖరగుప్త, మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్‌గుప్త, శ్రీనివాస్‌గుప్త, సాయిబాబాగుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామోజీరావు సంస్మరణసభ



రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీనియర్ పాత్రికేయులు

**హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** జీవితంలో విజయం సాధించిన ప్రముఖులు తాము వెళ్తూ తమ ఉనికిని వదిలేసి వెళ్తారని, ఆ స్ఫూర్తితో మరింత మంది విజయశిఖరాలకు ఎదుగుతారని, అందులో తాము కూడా ఉన్నందుకు గర్వ పడుతున్నామని ప్రముఖ పత్రికా సంపాదకులు అభివర్ణించారు.సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఈనాడు గ్రూపు అధినేత స్వర్గీయ రామోజీరావుకు అక్షరాంజలి పేరుతో జరిగిన సంతాప కార్యక్రమం లో పలువురు పాత్రికేయులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాటాడుతూ తెలుగు పత్రికకు జాతీయ స్థాయి గుర్తింపు కల్పించిన రామోజీరావు, లక్ష్యసాధనకోసం ఎంతైనా కష్టపడతారన్నారు. రామోజీరావు తెలుగు జర్నలిజానికి దేశ విదేశాల్లో ఎంతో పేరు రావడానికి విశేష కృషి చేశారన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వంగల ఆయన, లోతైన అవగాహన తెచ్చుకున్న తరువాతే, పత్రికా రంగంలోకి అడుగుపెట్టి సుదీర్ఘ విజయ ప్రయాణం చేశారన్నారు. ఆయన ఉనికి మరింత మందికి ఆదర్శంగా నిలిచిందని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఎదిగిన వారు, ఎదుగుతున్న వారు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీధర్ మాట్లాడుతూ కాలం మారుతున్న తరుణంలో, యువతరం చేసే కొత్త ఆలోచనలపై రామోజీవావుకు ఎనలేని విశ్వాసమని తెలిపారు. సృజనాత్మకతతో కూడిన ఆలోచనలను, కళాకారులను ఆయన ఎంతగానో ఆదరించి అండగా నిలబడే వారని వ్యాఖ్యానించారు. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ, రామోజీరావు నుంచి ఏదైనా నేర్చుకోవచ్చు గానీ ఆయన సాహస ప్రవృత్తిని మాత్రం ఎవ్వరూ నేర్చుకోలేరన్నారు. ఒక తెలుగు దిన పత్రికను ఆయన 46ఏళ్ళ పాటు విజయవంతంగా నడపడం ఆయన విజయాల్లో మైలురాయిగా అభివర్ణించారు. 39 సంవత్సరాల పాటు ఆయనతో చేసిన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు.

ఈనాడు తెలంగాణ ఎడిటర్ డీఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, రామోజీరావు ప్రతీ వ్యాపా రాన్నీ ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారన్నారు. నిరంతరం చదువుతూ కనిపించే ఆయన, ఏదైనా వ్యాపారానికి సంబంధించిన ఆలోచనని తన డైరీలో రాసిపెట్టుకుని, అనుకున్న సమయానికి పక్కా ప్రణాళికతో అమలు చేసేవారని తెలిపారు. తాను ఈనాడులో రిపోర్టర్‌గాచేరి అడ్మినిస్ట్రేషన్‌కు వెళ్లడంతో రామోజీరావును కలిసే అవకాశం ఎక్కువ సార్లు వచ్చిందని, ఆయన ఆలోచనలు నిరంతరం వ్యత్యాసంగా, చాలా కొత్తగా అనిపించేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు కె.రామచంద్ర మూర్తి, నమస్తే తెలంగాణ సంపాదకుడు కృష్ణమూర్తి, ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు అల్లం నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రామోజీరావు చిత్రపటానికి పలువురు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.


వల్లీశ్వర్ దంపతులను సన్మానిస్తున్న రమణాచారి తదితరులు

## మనిషిని స్మరించుకోవడమే ఆయనకిచ్చే ఘననివాళి

### విశ్రాంత ఐఎఎస్ అధికారి రమణాచారి

**రవీంద్రభారతి, జూన్ 16 ప్రభాతవార్త :** మనిషి బతికున్నప్పుడు ఆహాఓహో అంటూ భజన చేయడం కాదు, లేనప్పుడు కూడా ఆయన మంచి గుణగణాలను పొగుడుతూ గుర్తుంచుకొంటే ఆ వ్యక్తికిచ్చే నిజమైన ఘననివాళి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. తల్లిదండ్రులే కనిపించే దైవం, వారిని గౌరవించడం మన సంస్కృతికి విరుద్ధంగా బతికున్న వారిని వృద్ధ ఆనాధాశ్రమాలకు అప్పజెప్పుతున్న ఈతరానికి 77ఏళ్ల ద్వానాశాస్త్రిని నేటికీ తలచుకోవడం, ఆయన కుమారుడు ద్వాదశి శశికాంత్ స్మరించుకొంటూ స్మారక పురస్కారం ఏర్పాటు చేయడం హర్షదాయకం, యువతకు స్ఫూర్తిదాయకమని ద్వానాశాస్త్రిని తలచుకొంటూ ఘననివాళులర్పించారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్, ద్వానా సాహితీ కుటీరం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖకవి డా. ఏనుగు నరసింహారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సాహిత్య సవ్యసాచి, విమర్శన కళాప్రవీణ డా. ద్వానాశాస్త్రి 77వ జయంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు,విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు బైన దేవదాసు, శంకర నారాయణ, ద్వానాశాస్త్రి కుమారుడు ద్వాదశి శశికాంత్, మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత, సంపాదకుడు జి.వల్లీశ్వర్ దంపతులను ఘనంగా సత్కరించి కిన్నెర-ద్వానాశాస్త్రి స్మారక పురస్కారం బహూకరించి అభినందించారు.

## రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్తు పాలకవర్గాన్ని నియమించాలి

### బిజెపి ఎండోమెంట్ విభాగ కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌ప్రసాద్ తివారీ

**నాంపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బ్రాహ్మణుల బహుళ ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు పాలకవర్గాన్ని వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ విభాగం కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ ప్రసాద్ తివారీ డిమాండ్ చేశారు. 10రోజుల గడువులో నియమించాలని, లేనిపక్షంలో లక్షమంది బ్రాహ్మణులతో రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని, దీనికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ దిశగా బ్రాహ్మణ వర్గాలన్నీ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల ఆర్థిక వెసులుబాటు, పురోగతి, సంక్షేమానికి వివిధ పథకాల అమలు కోసం బ్రాహ్మణ పరిషత్తుకు తగినన్ని నిధులు ప్రకటించాలని కోరారు. అలాగే రాష్ట్ర దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న ఆలయాల పరిస్థితి అధ్వానంగా ఉందని, శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, అర్చకులకు నెలనెలా సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయా ఆలయాల మరమ్మత్తులు, పునరుద్ధరణకు ప్రభుత్వం వెంటనే తగునిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వారి ఆగ్రహానికి లోనుకావద్దని హితవుపలికారు.

## యువకుడి ఆత్మహత్య

**ముషీరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గాంధీనగర్ సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం బస్సీలాల్‌పేటలో ఏ.సుబ్రహ్మణ్యం(18) తన తల్లి సాలుబాయితో కలసి నివసిస్తున్నాడు. శనివారం రాత్రి తన సోదరుని ఇంటికి వెళ్లటంతో ఇంట్లో సుబ్రహ్మణ్యం ఒంటరిగా ఉన్నాడు. ఈ క్రమంలో సాలుబాయి తన కొడుకు అన్నం తిన్నాడో లేదో చూసిరమ్మని సోదరుని కొడుకు అయిన విఘ్నేష్‌ను పంపింది. విఘ్నేష్ ఇంటికి వచ్చి తలుపు కొట్టగా సుబ్రహ్మణ్యం తలుపుతీయలేదు. విఘ్నేష్ తలుపు సందులోనుండి చూడగా లోపల సుబ్రహ్మణ్యం చీరతో ఫానుకు ఉరి వేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

# అవిశ్రాంత కలం యోధుడు ద్వా.నా.శాస్త్రి


నివాళులర్పిస్తున్న కళావిఎస్.జనార్ధనమూర్తి, రమణవెలమకన్ని తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త:** అవిశ్రాంత కలం యోధుడు ద్వా.నా.శాస్త్రి అని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి, ప్రముఖ సాహితీ విమర్శకులు రమణ వెలకమన్ని అన్నారు. ఎందరో మహాను భావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు డాక్టర్ ద్వా.నా.శాస్త్రి జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా జనార్ధనమూర్తి, రమణ వెలమకన్ని మాట్లాడుతూ ద్వా.నా.శాస్త్రి ఉపన్యాసాలతో రికార్డులు సాధించారని, సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు తెలుగు బోధించడం ద్వారా ఉత్తమ గురువుగా తన పేరును సార్ధకం చేసుకున్నారన్నారు. రచయితగా, వక్తగా, కవిగా, గురువుగా, విమర్శకుడిగా అందరివాడుగా గుర్తింపు పొందిన వ్యక్తి ద్వానా.శాస్త్రి అని అన్నారు. అక్షరాన్ని అద్భుతంగా ప్రయోగిస్తూ రచనలు చేయడం ద్వారా ద్వానా.శాస్త్రి ప్రతిభకు నిదర్శనమన్నారు. తెలుగుభాషాభివృద్ధికి కలం పట్టిన వ్యక్తి ద్వానా.శాస్త్రి అని, ఆయన అక్షరకృషీవలుడు అని కీర్తించారు. ద్వానాశాస్త్రి అని పిలువబడే ద్వాదశి నాగేశ్వరశాస్త్రి వివిధ పత్రికలకు పలు సాహితీ ప్రక్రియలలో రచనలు అందించి సాహితీ ఖజానాగా గుర్తింపు పొందారన్నారు. ఎందరో గ్రంథాలకు సమీక్షలు నిర్మోహమాటంగా రాసిన శాస్త్రి ఎనభైకి పైగా వివిధ ప్రక్రియలలోరచనలు చేశారన్నారు. తెలంగాణ సాహిత్యవీణ పేరిట తెలంగాణలో లబ్ధప్రతిష్టులైన గత కాలపు సాహితీవేత్తలను నేటి వారికి పరిచయంచేశారని, ఇది పరిశోధక విద్యార్థులకు నేటికి వారికి ఎంతో ఉపకరిస్తోందన్నారు. స్నేహశీలి, ఉత్తమ వ్యక్తిత్వంకల ద్వా.నా.శాస్త్రికి గానసభతో తన అన్న కళావేంకట దీక్షితులుతో ఆత్మీయ అనుబంధంఉందని గుర్తుచేసుకున్నారు. ఆయన 12 గంటల నిర్విరామ ప్రసంగం గాన సభలో చేసిన సందర్భంలో ఆశేష ప్రేక్షకులు ప్రత్యేకించి సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు హాజరవడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో కళాపోషకులు, సంఘసేవకులు వడ్లకొండ వెంకటరావు, ప్రముఖ గాయనీ, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఆమని, యామిని తదతరులు పాల్గొన్నారు.


మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డినికలిసిన కొలన్ హన్మంత్‌రెడ్డి

## చెరువులను, కుంటలను కాపాడండి..

**నిజాంపేట్, జూన్ 16, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న చెరువులు, కుంటలు గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతానికి గుర్యయాయని, వాటిని కబ్జాదారుల నుంచి కాపాడి భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఆదివారం విన్నవించారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గంలో కబ్జాకు గురైన, గురవుతున్న చెరువులు, కుంటల నివేదికను అందజేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు చెరువులు రూపుకోల్పోయి కబ్జాకు గురయ్యాయని ఈ సందర్భంగా ఆయన ఆందోళ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, జితేందర్ పాల్గొన్నారు.

## అనాథపిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**తార్నాక, జూన్ 16 ప్రభాతవార్త :** డిఎఫ్ఎన్ఎస్ ఆధ్వర్యంలో శాంతి నగర్‌లోని క్యాప్ బౌల్ ఆర్గనైజేషన్ అనాధాశ్రమంలోని అనాధ పిల్లలకు ఉచితంగా స్టేషనరీ, పుస్తకాలు, పెన్నులను పంపిణీచేశారు.అనంతరం పిల్లల కు నాణ్యమైన భోజనం అందజేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ ఎన్ఎస్ సంస్థ ప్రతినిధి దీపక్ వర్మ మాట్లాడుతూ తామ అందరం వివిద సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ జీతంలో ప్రతినెల కొంతమేర పోగుచేసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఖర్చుచేస్తుంటామని చెప్పారు. అనంతరం క్యాప్ బౌల్ సంస్థ అధ్యక్షులు జి.విక్టర్ సామ్, జి.సునిత మాట్లాడుతూ సేవలందించేందుకు ముందుకువచ్చిన వారందరికి కృతజ్ఞతలన్నారు. అనాధపిల్లలకు సేవందించాలని ఇలాంటి సేవలను నగర వ్యాప్తంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దీపక్‌వర్మ, నజీబ్, నర్సింగ్, శేఖర్, బాలకృష్ణ, శివకుమార్, నాగరాజు, దత్తు, అర్షద్, రియాజ్, విక్రమ్, ఎల్లారెడ్డితో పాటు స్థానిక బిజేపీ జిల్లా నాయకులు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్ల పెంపునకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్‌యాదవ్

**సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త:** బిసిల కులగణనకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌ల పెంపునకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని బిఆర్ఎస్ ప్రేరేపిత బిసి నాయకులు గుర్తించాలని టి-పిసిపి ఓబిసి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్‌యాదవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణనకు జివొ నెంబరు 26ను విడుదల చేసి 150 కోట్ల రూపాయలను కేటాయించిందన్న విషయాన్ని బిసి నాయకులు తెలుసుకోవాలని ఆదివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసిల రిజర్వేషన్‌లను 33 శాతం నుంచి 22 శాతంకు తగ్గించిన పార్టీలను వదిలి 42 శాతంకు కట్టుబడిఉన్న కాంగ్రెస్ పార్టీపై బిసినాయకులు బురద చల్లడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని బిఆర్ఎస్ తగ్గించినప్పుడు బిసి జన సమితి నేత రాజారాంయాదవ్ వారి అధినేతను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్‌లపై సీలింగ్ ఎత్తివేస్తామని ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని బిసి నేతలు గుర్తుకోవాలన్నారు. బిసిలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ నేతల మోచేతి నీళ్ళు తాగుతున్న ఈ బిసి ద్రోహులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రేరేపిత బిసి నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మాని సిఎం రేవంత్‌రెడ్డికి సహకరించాలని కోరారు.

## అభినయకౌశలం రవీనా రిషిత ద్వయ భరతనాట్య విన్యాసం


రవీనా, రిషితల భరత నాట్య రంగ ప్రవేశంలో ఒక దృశ్యం

**నాంపల్లి, జూన్ 16 ప్రభాతవార్త :** ప్రఖ్యాత నాట్యగురువు పశుమర్తి రామలింగశాస్త్రి చిన్నారి శిష్యుల ద్వయం రవీనా, రిషిత భరతనాట్య రంగ ప్రవేశం రసరమ్యం, ముగ్ధమనోహరంగాసాగింది. ఆదివారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రవీనా, రిషితలు తమ భరతనాట్య రంగప్రవేశాన్ని ముందుగా నటరాజుకు పుష్పాంజలి సమర్పించి ప్రారంభించి ప్రదర్శన నిర్విఘ్నంగా కొనసాగేలా దీవించాలని గణనాథుని వేడుకుంటూ ప్రదర్శనను శుభారంభం కావించారు. అనంతరం గణేష పంచరత్నం, జతిస్వరం, శబ్దం, పదవర్ణం, కీర్తనం, తిల్లానా, మంగళం తదితర అంశాలను ఆంగిక స్వాతికాభినయాలతో శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శించి ప్రశంసలందుకొని విచ్చేసిన అశేష ప్రేక్షకులను కట్టిపడేశారు. గురువు రామలింగశాస్త్రి నట్టువాంగం, మృధు రవళి గాత్రం; ఎం.చంద్రకాంత్ మృదంగం; కె.సాయికుమార్ వయోలిన్; ఉమావెంకటేశ్వర్లు వేణువు, వి.శ్రీధరాచార్య ఘట్టంలతో వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించి ఆహుతులను మంత్రముగ్దులను చేశారు. చివరిగా విచ్చేసిన అతిథులు చిన్నారి నర్తణీమణులు రవీనా, రిషితలను ఘనంగా సత్కరించారు.


నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లో ఇంటర్నేషనల్ యోగాడేను పురస్కరించుకుని తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో 5రోజులు యోగా శిక్షణ శిబిరం

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, JYOTHI BOHRA, W/o NIKHIL BOHRA, residing at H.No: 5-9-24/73, Flat No:201, 2nd Floor, Princeton court Apartments, Hill Fort, Street No:1 Basheerbagh, Himayathnagar, Hyderabad-500063, Telangana State changed my name from JYOTHI MEHTA KAMLESH MEHTA to JYOTHI BOHRA and henceforth I shall be known as JYOTHI BOHRA for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ప్రజలంతా జట్టు కట్టి విజయాన్ని అందించారు : ఈటెల



ఈటెల రాజేందర్‌కు గదా, కత్తి అందజేస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, జూన్ 16 ప్రభాతవార్త: ఢిల్లీ పార్లమెంటుకు తనను పంపించాలని ప్రజలంతా జట్టు కట్టి విజయాన్ని అందించారని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఇషా కన్వెన్షన్ సెంటర్లో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆయనకు గజమాలవేసి గదా, కత్తిని బహూకరించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ పార్లమెంట్ ఎంపీగా నన్ను గెలిపించి నా గెలుపులో భాగస్వామ్యమైన కొత్తపేట డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో అత్యంత మెజారిటీ ఇచ్చిన డివిజన్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మల్కాజ్‌గిరిలో ఏ ఇంటికి ఆ ఇల్లే, ఏకాలనీకి ఆ కాలనీ పట్టు పట్టి, జట్టు కట్టి ఈ విజయాన్ని నాకు చేకూర్చారని, ఈ విజయం మల్కాజ్ గిరి ప్రజలకు అంకితమని అన్నారు. ఈటల గెలిస్తేనే మేము గెలిచినట్టు, ఈ నియోజకవర్గానికి అవసరమైతే కొట్లాడుతాడు, వీలైతే డబ్బులు తెచ్చి అభివృద్ధి చేస్తాడని ఏ విశ్వాసాన్ని నామీద ఉంచారో అది సంపూర్ణంగా నిలబెడతానని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి గురించి అనేకసార్లు అసెంబ్లీలో నలుగురు ముఖ్యమంత్రిలతో కొట్లాడానని, సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేదని, నిధులు ఇచ్చేవరకు వెను దిరిగేవాడిని కాదన్నారు. మల్కాజ్‌గిరి సమగ్ర పురోభివృద్ధి మీ భాగస్వామ్యం లేకుండా సాధ్యం కాదు మీతో కలిసి నేను ముందుకు నడుస్తానని,నేను మీ కళ్ళలో కదలాడే బిడ్డగా ఉంటానని, ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, నజీర్ కుమార్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు రాజేష్, స్వామి, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాన్ని లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి తదితరులు

మల్కాజిగిరి, జూన్ 16 ప్రభాతవార్త : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మౌలాలి డివిజన్ మారుతీనగర్‌కి చెందిన శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ లక్ష యాభై వేల రూపాలయ విలువగల మంజూరు పత్రాన్ని లబ్ధిదారుడు శ్రీధర్ కుటుంబ సభ్యులకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరుణశ్రీ సేవా సమితిలో ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభం



కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్న దృశ్యం

సైదాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ కృష్ణానగర్ కాలనీలో గల కరుణశ్రీ సేవా సమితిలో ఆదివారం 4వ బ్యాచ్ ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఉప్పల్ మాజీ కార్పొరేటర్ సదానంద ముఖ్య అతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఫ్యాకల్టీ కార్తీక్, సేవా సమితి అధ్యక్షులు కదారి తస్యమూర్తి, ప్రధాన కార్యదర్శి పుప్పాల వెంకటేశ్వరరావు, మానిక్‌రావు, వెంకట్‌రెడ్డి, శంకర్‌గౌడ్, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి : వక్కలంక శ్రీనివాసరావు



మధుయాష్కీగౌడుకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు

ఎల్.బి.నగర్, జూన్ 16 ప్రభాత వార్త: దశాబ్దాలుగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ అంకిత భావంతో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ సరైన గుర్తింపు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు పేర్కొన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను ఆదివారం వక్కలంక కలిసి కాంగ్రెసు పార్టీని వీడకుండా 40 సంవత్సరాలుగా కష్ట కాలంలో పార్టీకి అండదండగా పనిచేసిన వారికి గుర్తించి నామినేట్ పదవులు ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు మారిన వారు పదవులు రాకపోతే వెళ్లిపోతారని వారు పార్టీలో పని చేయడానికి పనికిరారని, అధికార పార్టీలో చేసుకోవడానికి పనికి వస్తారన్నారు. అసలైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ పార్టీని విడిపోరని, చాలామంది పార్టీని పట్టుకొని దశాబ్దాలుగా ఉన్నారని వారికి ప్రభుత్వంలో అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : చౌకి



మాజీ ఎంపి హనుమంతరావుకు పుష్పగుచ్ఛాలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు చౌకి రవికుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు

మలక్‌పేట, జూన్ 16 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గ్రేటర్ కాంగ్రెస్ ఓబిసి వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. మలక్‌పేటనుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు మాజీ ఎంపి హనుమంతరావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని విహెచ్ పేర్కొన్నారని వారు వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీనుదేవ్, మోహన్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్ సిఐటియు భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యవర్గం ఎన్నిక

సరూర్‌నగర్, జూన్ 16 ప్రభాతవార్త: బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఆదివారం సమావేశమైన సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా జయంత్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బాలస్వామి, వెంకటేశ్, తిరుపతి, రాములు, సహాయ కార్యదర్శులుగా మంగత్ నాయక్, సంతోష్‌లు ఎన్నికయ్యారు. కమిటీ ఎన్నిక సందర్భంగా జరిగిన సమావేశంలో బాలాపూర్ మండల కార్యదర్శి యాదయ్య, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

తుర్కయాంజల్, జూన్ 16 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎఎంసి కేర్‌మెన్ శ్రీమతి యూనిఫామ్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందించాలని, విద్యార్థుల సంఖ్య పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రమ్య, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం : బొల్లేపల్లి శ్రీనివాసరాజు

తుర్కయాంజల్, జూన్ 16 ప్రభాతవార్త : తుర్కయాంజల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు బొల్లెపల్లి శ్రీనివాసరాజు హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జిఓనం. 1273, 428, 429ల ప్రకారం కమ్యూనిటీ పారామెడిక్స్ కోర్స్ అన్ని జిల్లాల ప్రభుత్వ హాస్పిటల్స్ లో అప్పుడు ఉన్న మంత్రుల ద్వారా ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఓపెన్ చేయించి ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పని చేస్తున్న ఐఎంఎ డాక్టర్స్, స్టాఫ్ నర్సులతో 10 నెలలు 1000 గంటలు, మూడు నెలలు థియరీ, మూడు నెలలు వీడియో క్లాసెస్, మూడు నెలలు వార్డులలో డాక్టర్స్ రాసిన కేసిట్లలో ఉన్న ట్రీట్‌మెంట్‌ను చూసి నేర్చుకోవడం మూడు నెలలు 108 అంబులెన్స్ లలో గ్రామాలలోకి వెళ్లి పేదలకు వైద్యం చేయడం లాంటివి ప్రభుత్వం ద్వారా గ్రామీణ వైద్యులు ట్రైనింగ్ పొందడం జరిగిందన్నారు. 2024 జూన్ 13న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామీణ వైద్యుల క్లినిక్స్‌పై ఐఎంఎ అసోసియేషన్‌కి సంబంధించిన టిఎస్ఎంసి, హెచ్ఆర్‌డిఏ కమిటీ వారు పోలీసులను తీసుకొని వచ్చి రైడింగ్స్ చేస్తున్న విషయం ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగింది. గ్రామీణ వైద్యులను భయపెడుతూ, మీరు ఇంజక్షన్స్ చేయడానికి, మందులు రాయడానికి వీలులేదని మీరు దొంగ, నకిలీ డాక్టర్లు అని భయభ్రాంతులకు గురి చేస్తూ న్యూస్ పేపర్లలో ఎలక్ట్రానిక్ మీడియాలో మమ్ములను నక్సలైట్‌గా, దొంగగా, ఉగ్రవాదిగా చూపిస్తూ గ్రామీణ వైద్యులు వైద్యం చేయడానికి వీలు లేదని మా క్లినిక్‌ల మీద పోలీస్ కేసులు బనాయిస్తూ ఎఫ్ఐఆర్ బుక్ చేస్తూ కేసులు పెడుతున్నారని ముఖ్యమంత్రి తెలిపామని అన్నారు. ఈ విషయంపై మా ముందే గ్రామీణ వైద్యుల క్లినిక్‌లపై రైడింగ్ చేయమని ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదేశాలు,జీవో ఇవ్వలేదని, ప్రభుత్వానికి తెలియకుండా టిఎస్ఎంసి వారు ఎలా చేస్తారని ప్రిన్సిపల్ సెక్రెటరీ సంగీత ముఖ్యమంత్రికి ఫోన్ చేసి టీఎస్ఎంసి వారితో మాట్లాడి రైడింగ్స్ ఆపాలని చెప్పడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఉపేందర్, రమేష్, జయప్రకాశ్, శంకర్, జితేందర్, వెంకటేశ్వరరావు, ప్రవీణ్‌సింగ్,నరేష్, చంద్రశేఖర్,లక్ష్మణ్, లింగయ్య, బాబు, వెంకటేశ్వర్లు, నరసింహ, రాజు, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాట అశోక్‌గౌడ్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం : ఎంపి ఈటెల రాజేందర్



అశోక్‌గౌడ్ మృతదేహంపై బిజెపి జెండా కప్పుతున్న ఎంపీ ఈటల రాజేందర్

ఎల్.బి.నగర్, జూన్ 16 ప్రభాతవార్త: దశాబ్దాలుగా కాటా అశోక్‌గౌడ్ బిజెపి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. బిజెపి కొత్తపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా బిజెపి సమన్వయ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకుడు కాటా అశోక్‌గౌడ్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలిసిన ఎంపి ఈటెల రాజేందర్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కొత్తపేట గ్రామానికి వచ్చి అశోక్‌గౌడ్ మృతదేహంపై బిజెపి జెండాను కప్పి నివాళులర్పించారు. అశోక్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు బొల్గం యష్పాల్‌గౌడ్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, తాళ్ల శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పలుపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై అశోక్‌గౌడ్ పార్థివదేవానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనగర్‌లోని స్మశాన వాటికలో అశోక్‌గౌడ్ భౌతిక కాయాన్ని ఖననం చేశారు.

## వంశరాజ్ కులస్థుల సంక్షేమానికి తన వంతు కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వంశరాజ్ విద్యార్థులకు ప్రోత్సహాక బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈటల జమున, శ్రీవాణి తదితరులు

ఉప్పల్, జూన్ 16 ప్రభాతవార్త : వంశరాజ్ కులస్థులకు ఆర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రామంతాపూర్ వంవరాజ్ సంక్షేమ సంఘం, అమ్మ, నాన్న జ్ఞాన మందిరం పౌండేషన్ ఆధ్వర్యంలో వంశరాజ్ కమ్యూనిటికి చెందిన పదో తరగతి, ఇంటర్ ఉత్తమ విద్యార్థులతోపాటు ప్రభుత్వం ఉద్యోగం పొందిన వంశరాజ్ యువకులను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితోపాటు, ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మానవ హక్కుల వేదిక సభ్యులు జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వంశరాజ్ కమ్యూనిటికి చెందిన విద్యార్థులకు విద్య, వైద్యం విషయంలో ప్రతిభ కనబరిచి చదువుకునే వారికి తాను చేయూత అందిస్తానని పేర్కొన్నారు. మెడిసిన్ ర్యాంకు సాధించిన వారికి ఐదు సంవత్సరాల పాటు తానే సొంత ఖర్చుతో చదివిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈటల జమున మాట్లాడుతూ అమ్మనాన్న పౌండేషన్ సంస్థతోపాటు, వంశరాజ్ కులస్థులకు అండగా ఉంటానని తెలిపారు. వంశరాజ్‌ల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వంనుంచి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లో వంశరాజ్ కులస్థులకు ప్రత్యేకంగా కమ్యూనిటిహాల్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిటికెల కృష్ణయ్య, అమ్మనాన్న జ్ఞాన మందిరం పౌండేషన్ చైర్మన్ దీర్ఘ జీవ తిరుపతయ్య, వంశరాజ్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పాయసం గోపాల్, ఉపాధ్యక్షులు రాసవి బాలస్వామి, చిన్నకృష్ణ, వెంకటయ్య, వేణు,బాలు, వీరస్వామి, బాలస్వామి, బాలచందర్, రాము, మల్లేష్, సురేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకుడిగా కాదు... ప్రజా సేవకుడిగా పని చేస్తా : ఎంపి ఈటెల రాజేందర్



కార్పొరేటర్ బహూకరించిన కత్తిని తీస్తున్న ఈటెల రాజేందర్

హయత్‌నగర్, జూన్ 16 ప్రభాతవార్త: నాయకుడిలా కాకుండా ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు.ఎంపీగా ఎన్నికైన తరువాత మొదటిసారి హయత్ నగర్ డివిజన్‌లోని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఎస్వీకన్వెన్షన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకున్న అనుభవంతో పార్లమెంట్ నియోజకర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. అటు కేంద్ర ప్రభుత్వ సమకారంతో నియోజకవర్గానికి అవసరమైన నిధులను సమీకరించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంతో అవసరమైన పక్షంలో కొట్లాడి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. డివిజన్‌లోని సమస్యలపై కార్పొరేటర్‌ద్వారా తనకు సమాచారం అందించాల్సిందిగా కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామరంగారెడ్డి, నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, బండారి భాస్కర్, కోటరవీందర్, వెంకటేష్‌గౌడ్, పారంద మహేష్, సంఘా అశోక్, గోవిందచారి పాల్గొన్నారు.

## నాలా పనులు వేగవంతం చేయాలి : కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి



నాలా పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి ఆఫీసర్స్ కాలనీ, ఆదర్శనగర్‌లలో ఎస్ఎన్‌డిపిలో భాగంగా చేపట్టిన బాక్స్ డ్రెయిన్ పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలా పనులను వేగవంతం చేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఇ రోహిణి, డిఇ కనకయ్య, ఎఇ భరత్, కాలనీవాసులు కెఎస్ఎన్‌రెడ్డి, రమణ, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల విజయంతో ఆత్మీయ సమ్మేళనం



ఈటెల రాజేందర్‌ను సన్మానిస్తున్న సురేందర్ యాదవ్ తదితరులు

ఎల్.బి.నగర్, జూన్ 16 ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడిగా ఈటెల రాజేందర్ ఘన విజయం సాధించడంతో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం శుభం కన్వెన్షన్ సెంటర్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరు కావడంతో బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఈటల రాజేందర్‌ను శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, సామ రంగారెడ్డి, చింతల సురేంద్రనాథ్‌యాదవ్, డప్పురాజు, వస్పరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌డిపి పనులు త్వరలో పూర్తి చేయిస్తా : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



సబితారెడ్డిని కలిసిన ఓల్డ్ బాలాజీనగర్ కాలనీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు

సరూర్‌నగర్, జూన్ 16 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్ఎన్‌డిపి పనులను అతి త్వరలో పూర్తి చేయిస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట్ ఓల్డ్ బాలాజీనగర్ సంక్షేమ సంఘం కాలనీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆదివారం జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితా ఇంద్రారెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా వారు ఓల్డ్ బాలాజీనగర్ కాలనీలో డ్రైనేజీ, వర్షపు నీటి సమస్యలను వివరించారు. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే డ్రైనేజీ, వరద నీరు తమ కాలనీగుండా వెళ్తుందనీ అయితే ఎస్ఎన్‌డిపి పనులు పూర్తి కాకపోవడంతో కాలనీలోకి వర్షపు నీరు వచ్చి చేరుతుందని తెలిపారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకొని సమస్య తీర్చాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన సబితారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎన్‌డిపి పనులపై ఇటీవల అధికారులపై సమీక్ష జరిపాననీ సంబంధిత పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. త్వరలో పనులు పూర్తిచేయిస్తామని వారికి ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ నరేంద్రకుమార్, మహేష్, నాగేశ్వరచారి, అరుణ్, ఆనంద్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ డివిజన్ సమస్యలు పరిష్కరించాలని జడ్‌సికి వినతి




జోనల్ కమిషనర్ పంకజకు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

ఉప్పల్, జూన్ 16 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఎస్ఇ అశోక్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాంమతాపూర్‌లోని భరత్‌నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, శ్రీనివాసపురంలో సిసిరోడ్డు వేయాలని కోరారు. అదే విధంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణంతోపాటు, మెట్ల గల్లీ రోడ్డు, శాంతినగర్‌లో డ్రైన్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గతంలో మంజూరైన పలు అభివృద్ధి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దీనిపై జెడ్‌సి పంకజ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో అన్ని రంగాల్లో రాణించాలి : ఏసిపి చక్రపాణి



లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎసిపి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, జూన్ 16 ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతో రాణించి అన్ని రంగాల్లో ముందుకు సాగాలని మల్కాజిగిరి ఎసిపి సిద్ధి చక్రపాణి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎసిసి సిద్ధి చక్రపాణి, సిఐ ఎలక్షన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని సూచించారు. ప్రతి ఒక్కరు గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకుని నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెవ.బ్రదర్ పసల జోసెఫ్, పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : కార్పొరేటర్ రజితరెడ్డి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

ఉప్పల్, జూన్ 16 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందిస్తున్నారని, విద్యార్థులకు సంఖ్య మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన మంచినీరు అందించడంతోపాటు, కురుస్తున్న వర్షాలకు పరిసరాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శ్రీనయ్య, ఎలిజబెత్, పి.వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, విజయలక్ష్మి, ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్‌రెడ్డి, అల్వాల భాస్కర్, జనగామ విజయ, అశ్విని, కొమరయ్య, రాజశ్రీ, సునీత తదితరులు పాల్గొన్నారు.